అక్షరశక్తి

The Power of Pen

Evening Daily


సంపుటి: 20 | సంచిక: 347 | వరంగల్ | శనివారం, 31 అక్టోబర్ 2026 | పేజీలు: 07

పాతికేళ్ల తపనకు ప్రధాని ప్రశంసలు!

ఓరుగల్లు వైభవాన్ని దేశ ప్రధానికి వివరించిన వరంగల్ బిడ్డ సూర్యకిరణ్



- భారత్ పర్వ్‌లో పేరిణి నృత్యానికి ప్రధాని మోదీ ప్రశంసలు
- స్వయంగా ప్రధానమంత్రికి తెలంగాణ సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని వివరించిన వరంగల్ బిడ్డ
- పాతికేళ్లుగా పర్యాటక రంగానికే అంకితమైన జీవితం..
- ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయని పట్టుదల
- ఓరుగల్లు పర్యాటక శోభను ప్రపంచానికి చాటాలన్నదే లక్ష్యం..
- శ్రమకు దక్కిన జాతీయ స్థాయి గుర్తింపు



పర్యాటకమే ఊపిరిగా.. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలే తన గమ్యంగా.. ముఖ్యంగా ఓరుగల్లు పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటాలనే సంకల్పంతో పాతికేళ్లుగా అలుపెరగని ప్రయాణం చేస్తున్న వరంగల్ బిడ్డకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఆయనే పర్యాటక శాఖ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుజరాత్‌లో నిర్వహిస్తున్న 'భారత్ పర్వ్–2026' వేదికగా తెలంగాణ పర్యాటక వైభవాన్ని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించే అవకాశం ఆయనకు దక్కింది. తెలంగాణ పేరిణి నృత్య ప్రదర్శనను ప్రధాని ఆసక్తిగా తిలకించి ప్రశంసించడం, కళాకారులు, పర్యాటక శాఖ అధికారులతో కలిసి ఫొటోలు దిగడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్నో ఏళ్లుగా నిశ్శబ్దంగా సాగిస్తున్న ఆయన కృషికి ఈ పరిణామం తగిన గుర్తింపుగా నిలిచింది. - *అక్షరశక్తి, హన్మకొండ*

7



కాజీపేటలో రైలు బోగీల తయారీ

- కాజీపేట రైలు మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌కు భారీ ఉత్పత్తి లక్ష్యం
- మూడేళ్లలోనే 2,400 బోగీల తయారీకి ప్రణాళిక
- ఆరేళ్లలో 3,200 నాన్ ఏసీ మెము కోచ్‌ల ఉత్పత్తికి రైల్వే బోర్డు ఆమోదం
- 2030-31లో అత్యధికంగా 960 బోగీల తయారీ

2

కథలే ఆస్తి, ఆత్మవిశ్వాసం!

- జేబులో రూపాయి లేకున్నా టాలెంట్ ఉంది
- అమ్మ ఆశీర్వాదం, నాన్న పోరాటం స్ఫూర్తి
- సినిమానే ఊపిరిగా దేవేందర్ నేరెళ్ల ప్రయాణం







5

గుడిసెలపై గూండాగిరి!

వైఎస్సార్ నగర్‌లో రౌడీమూకల వీరంగం

- పేదల గుడిసెలే లక్ష్యంగా దాడులు!
- 22 ఏళ్లుగా నివాసముంటున్న గుడిసెవాసులు..
- ఖాళీ చేయాలంటూ రౌడీమూకల బెదిరింపులు
- అత్యంత విలువైన ప్రభుత్వ స్థలంపై ప్రైవేటు వ్యక్తుల కన్ను.. ఆక్రమణకు కుట్ర?
- గుడిసెలు కూల్చివేత.. బాధితుల్లో తీవ్ర భయాందోళనలు
- దాడులు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు..
- అధికార పార్టీ ఎమ్మెల్యే మౌనం!
- కాంగ్రెస్ హయాంలోనే గుడిసెలు వేసుకున్నాం..
- అదే ప్రభుత్వంలో ఇప్పుడు వెళ్లగొట్టే యత్నమా?







ఒకవైపు నిలువ నీడ కోసం నిరుపేదల ఆరాటం.. మరోవైపు విలువైన భూమిపై కన్నేసిన శక్తుల కబ్జా ప్రయత్నాలంటూ ఆరోపణలు.. ఇంకోవైపు గుడిసెల్లో నివసిస్తున్న పేదలపై రౌడీమూకల దాడులు, బెదిరింపులు! గ్రేటర్ వరంగల్ 62వ డివిజన్ పరిధిలోని కాజీపేట చౌరస్తాకు సమీపంలో ఉన్న వైఎస్సార్ నగర్‌లో పరిస్థితులు రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతున్నాయి. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే గుడిసెలు వేసుకుని, కూలీనాలీ చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేదలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి బిగుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. స్థలం ఖాళీ చేయాలని హెచ్చరిస్తూ గుడిసెలను కూల్చివేస్తుండటంతో నిరుపేద కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాయి. తమకు దిక్కెవరంటూ బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. పేదల నివాసాలను కాపాడాల్సిన యంత్రాంగం ప్రేక్షకపాత్ర పోషిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. - *అక్షరశక్తి, కాజీపేట*

4

ఏపీ విద్యుత్ పునరుద్ధరణకు టీజీ ఎన్పీడీసీఎల్ బృందాల సేవలు





అక్షరశక్తి, హనుమకొండ: అర్నబ్ తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నేతృత్వంలో 114 బృందాలకు చెందిన 1,127 మంది అధికారులు, సిబ్బందిని ఆంధ్రప్రదేశ్‌కు పంపించారు. అమలాపురం, రాజోలు, ద్రాక్షారామం, భీమవరం, నరసాపురం, ముమ్మిడివరం తదితర ప్రాంతాల్లో తుఫాన్‌కు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు అందిస్తున్నారు. కష్టకాలంలో తెలంగాణ విద్యుత్ సిబ్బంది అందిస్తున్న సహకారంపై ఏపీ అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి



అక్షరశక్తి,నర్సంపేట: మాదన్నపేట గ్రామానికి చెందిన పెసరు కట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబం తీవ్ర పేదరికంలో ఉందని తెలుసుకున్న పీఆర్ ముదిరాజ్ సేవా సమితి నాయకులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. దండు తిరుపతి సూచన మేరకు సమితి జిల్లా నాయకులు పోలుదాసరి సీఏ రమేష్, ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ గ్రామానికి చేరుకుని కట్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పెసరు రాజన్న సహకారంతో, ముదిరాజ్ దాతల విరాళాలతో గ్రామ కుల పెద్దలు దండు రాంనర్సయ్య, జల్లి ఐలయ్య సమక్షంలో బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా పోలుదాసరి సీఏ రమేష్, ఓరుగంటి తిరుపతి మాట్లాడుతూ నిరుపేద ముదిరాజ్ కుటుంబాలకు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎవరికి ఆపద వచ్చినా పెసరు రాజన్న ముందుండి దాతల సహకారంతో తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం సమితి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని ఆర్థిక సహాయం అందించిన పెసరు రాజన్న, దండు తిరుపతి, ముదిరాజ్ దాతలకు పెసరు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలుదాసరి రమేష్, ఓరుగంటి తిరుపతి, దండు తిరుపతి, దండు రాంనర్సయ్య, జల్లి ఐలయ్య, జినుకల నర్సయ్య, పెసరు సాంబరాజ్యం, రమేష్, పెసరు కమలాకర్, దండు బాబు, కట్టమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కుల బంధువులు పాల్గొన్నారు.

కాజీపేటలో రైలు బోగీల తయారీ

- కాజీపేట రైలు మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌కు భారీ ఉత్పత్తి లక్ష్యం
- మూడేళ్లలోనే 2,400 బోగీల తయారీకి ప్రణాళిక
- ఆరేళ్లలో 3,200 నాన్ ఏసీ మెము కోచ్‌ల ఉత్పత్తికి రైల్వే బోర్డు ఆమోదం
- 2030-31లో అత్యధికంగా 960 బోగీల తయారీ



అక్షరశక్తి, కాజీపేట : గ్రేటర్ వరంగల్ పరిధిలోని కాజీపేట మండలం అయోధ్యపురంలో నిర్మితమవుతున్న రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ)కు రైల్వే బోర్డు భారీ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ యూనిట్‌లో రానున్న ఆరేళ్లలో ఏకంగా 3,200 నాన్ ఏసీ మెము (MEMU) కోచ్‌లను తయారు చేయాలని నిర్ణయించింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2031-32 వరకు ఏటా ఎన్ని బోగీలు తయారు చేయాలన్న వివరాలతో కూడిన ఉత్పత్తి ప్రణాళికకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఈ మేరకు అక్టోబరు 26న రైల్వే బోర్డు డైరెక్టర్ (మెకానికల్ ఇంజినీరింగ్) జయంత్ రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ భవిష్యత్తులో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోనే కీలకమైన రైలు బోగీల తయారీ కేంద్రంగా ఎదిగేందుకు మార్గం సుగమమైంది.

ఏడాదికేడాది పెరగనున్న ఉత్పత్తి

రైల్వే బోర్డు ఆమోదించిన ప్రణాళిక ప్రకారం 2026-27 ఆర్థిక సంవత్సరంలో 32 కోచ్‌ల తయారీతో ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభం కానుంది. ఆ తర్వాతి ఏడాది 2027-28లో 368 కోచ్‌లు, 2028-29లో 480 కోచ్‌లు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029-30, 2030-31 ఆర్థిక సంవత్సరాల్లో అత్యధికంగా ఏడాదికి 960 చొప్పున కోచ్‌లను ఉత్పత్తి చేయనున్నారు. చివరి ఏడాది 2031-32లో మరో 400 కోచ్‌ల తయారీకి ప్రణాళిక రూపొందించారు. ఇలా ఆరేళ్ల కాలానికి కలిపి మొత్తం 3,200 కోచ్‌ల ఉత్పత్తిని ఖరారు చేశారు. ప్రారంభంలో తక్కువ సంఖ్యతో మొదలై, క్రమంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటూ వెళ్లేలా ఈ ప్రణాళికను రూపొందించడం విశేషం.

ఆర్థిక సంవత్సరం	కోచ్‌ల తయారీ లక్ష్యం
2026-27	32
2027-28	368
2028-29	480
2029-30	960
2030-31	960
2031-32	400
మొత్తం	3,200

200 రైళ్లకు సరిపడా బోగీలు

కాజీపేట యూనిట్‌లో తయారు చేయనున్న 3,200 కోచ్‌లను 16 బోగీల చొప్పున రేకులుగా (రైలు సెట్లుగా) రూపొందించనున్నారు. ఈ లెక్కన మొత్తం 200 రేకుల తయారీకి ఈ ఉత్పత్తి సరిపోనుంది. ప్రయాణికుల రవాణాలో కీలకమైన నాన్ ఏసీ మెము రైళ్లకు అవసరమైన కోచ్‌లను ఈ యూనిట్‌లో తయారు చేయనున్నారు. ఈ ఉత్పత్తి ప్రణాళికకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆర్థిక డైరెక్టరేట్ కూడా ఆమోదం తెలిపినట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు ఈ ఉత్తర్వులను పంపడంతో పాటు రైల్వే బోర్డులోని సంబంధిత విభాగాలకు సమాచారం అందించారు.

కాజీపేటకు పారిశ్రామిక గుర్తింపు

అయోధ్యపురంలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌కు భారీ స్థాయిలో ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించడం వరంగల్ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కీలక పరిణామంగా భావిస్తున్నారు. రైల్వే బోగీల తయారీకి సంబంధించిన కార్యకలాపాలు విస్తరించడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల సరఫరా సంస్థలు, రవాణా, ఇతర సేవారంగాల అభివృద్ధికి కూడా ఈ యూనిట్ దోహదపడనుంది. ఆరేళ్లలో 3,200 కోచ్‌ల తయారీ లక్ష్యంతో కాజీపేట రైల్వే యూనిట్ తెలంగాణలోనే కీలకమైన రైల్వే పారిశ్రామిక కేంద్రంగా ఎదిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కామ్రేడ్ మేకల రవికి రైల్వే జేఏసీ నివాళి

అక్షరశక్తి, వరంగల్: పేదల కోసం.. భూమి కోసం.. భుక్తి కోసం.. ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా చేతబట్టి అలుపెరగని పోరాటం సాగించిన కామ్రేడ్ మేకల రవికి తెలంగాణ రైల్వే జేఏసీ ఘనంగా నివాళులర్పించింది. గ్రేటర్ వరంగల్ శివనగర్‌లోని ఆయన స్వగృహంలో మేకల రవి భౌతికకాయానికి తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేకల రవితో తనకు 20 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రజా ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గతంలో కాజీపేట రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం, రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన 30 గంటల మహా నిరాహార దీక్షకు మేకల రవి సీపీఐ తరపున మద్దతు ప్రకటించారని నర్సింగరావు గుర్తుచేశారు. ఆ సందర్భంగా ఉద్యమ వేదికపై ఆయన చేసిన ప్రసంగాలు, రైల్వే అభివృద్ధి కోసం అందించిన సహకారాన్ని తెలంగాణ రైల్వే జేఏసీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. వరంగల్ జిల్లాలో పేదల హక్కుల కోసం, భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం మేకల రవి సాగించిన పోరాటాలు భావితరాలకు ఆదర్శమని నర్సింగరావు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతోపాటు ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని యువతరానికి అందిస్తామని తెలిపారు. ప్రజల హక్కుల సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మేకల రవి పోరాట స్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుందని నివాళులర్పించారు.



పట్టభద్రుల ఓటరు నమోదు

అక్షరశక్తి, వరంగల్ : రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన విద్యావంతులు, యువతీ యువకులు, ఉద్యోగులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల నరహరి పిలుపునిచ్చారు. గవిచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 6, 2026 వరకు ఓటరు నమోదుకు గడువు ఉన్నందున అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి కోడూరి శ్రీనివాస్, సర్పంచి బషీపాక సదయ్య, ఉపసర్పంచి గుమ్మడి సంపత్, ఏఎంసీ డైరెక్టర్ అచ్చ నాగరాజు, యూత్ అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్, బీఎల్ఏలు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బాలల హక్కులు, రక్షణపై విద్యార్థులకు అవగాహన



అక్షరశక్తి, వరంగల్: బాలల హక్కుల పరిరక్షణ, బాలల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ అధ్యక్షతన పర్వతగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ వి.బి. నిర్మల గీతాంబ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పిల్లలు ఎలాంటి వేధింపులకు గురికాకుండా సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలలపై లైంగిక వేధింపులు, దాడులు, బాల్యవివాహాలను అరికట్టేందుకు చట్టాలపై అవగాహన అవసరమని, సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ మాట్లాడుతూ పోక్సో చట్టం2012, బాలలపై జరిగే నేరాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, బాధితులకు అందించే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలల భద్రతలో పోలీసుల పాత్ర, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించగా, షీ టీమ్ ఉపనిరీక్షకుడు రామారావు బాలికలపై వేధింపులు, ఈవ్ టీజింగ్ నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. సైబర్ క్రైమ్ ఉపనిరీక్షకుడు శివకుమార్ ఆన్లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ వేధింపులు, వ్యక్తిగత సమాచార భద్రతపై అవగాహన కల్పించారు. వరంగల్ న్యాయ సహాయ న్యాయవాదులు ఆర్.సురేష్, పి.శ్రీనివాసరావు, ఆర్.రజినీతో పాటు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, తెలంగాణ నమూనా పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్ల ఐకమత్యమే బలం



అక్షరశక్తి, వడ్డేపల్లి: పెన్షనర్ల ఐకమత్యమే సంఘానికి బలమని టాప్రా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పరికిపండ్ల వేణు అన్నారు. శనివారం వడ్డేపల్లిలోని టీచర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్లో కరేటి శంకర్రావు అధ్యక్షతన జరిగిన టాప్రా టీచర్స్ కాలనీ యూనిట్ అత్యవసర సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ సంఘాల సంఖ్య పెరగడం వల్ల ప్రభుత్వాలపై సంఘాల ప్రాతినిధ్య ప్రభావం తగ్గుతోందని, కొత్త సంఘాల ఏర్పాటును ప్రోత్సహించవద్దని కోరారు. సంఘ ఆర్థిక లావాదేవీల వివరాలను పారదర్శకంగా జిల్లా కమిటీకి సమర్పించి ఆడిట్ చేయించాలని జిల్లా ఆర్థిక కార్యదర్శి సిద్ది రాజయ్య, జిల్లా కార్యదర్శి కొత్త కనకయ్య సూచించారు.
అనంతరం టాప్రా సంఘంలోనే కొనసాగాలని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎన్జీవోస్ కాలనీ యూనిట్ కూడా సంఘంలోనే కొనసాగుతుందని యూనిట్ అధ్యక్షుడు మాడిశెట్టి శేఖర్, ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్థి సంపత్ కుమార్, తుమ్మ థామస్ రెడ్డి, ఇన్నారెడ్డి, బండి రవీందర్, నరహరి, మనోహర్ స్వామి, సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శేషగిరి, సర్దార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

తక్కువ తూకంతో విక్రయిస్తే కఠిన చర్యలు

- **బియ్యం, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు**
- **నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై 10 కేసులు నమోదు**





అక్షరశక్తి, వరంగల్: వినియోగదారులకు సరుకులను నిర్ణీత తూకం కంటే తక్కువగా విక్రయిస్తూ మోసాలకు పాల్పడితే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కూచన మనోహర్ హెచ్చరించారు. శనివారం వరంగల్ పట్టణంలోని పలు బియ్యం దుకాణాలు, కిరాణా, జనరల్ స్టోర్లలో తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం బస్తాలను తూకం వేయగా, 26 కిలోలుగా పేర్కొన్న బస్తాల్లో కేవలం 25 కిలోల బియ్యం మాత్రమే ఉన్నట్లు గుర్తించి మరియు ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనలను ఉల్లంగించిన వారిపై 10 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూచన మనోహర్ మాట్లాడుతూ, ప్రతి వ్యాపారి ప్యాకింగ్ చేసిన సరుకులపై నికర బరువును స్పష్టంగా ముద్రించాలని, ప్రకటించిన బరువుకు అనుగుణంగానే వినియోగదారులకు సరుకులు విక్రయించాలని సూచించారు. బస్తాలపై పేర్కొన్న బరువు కంటే తక్కువగా సరుకులు విక్రయిస్తే తూనికలు, కొలతల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులు సైతం సరుకులు కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్లపై ముద్రించిన నికర బరువును, తూకాన్ని పరిశీలించాలని సూచించారు. వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వినియోగదారుల హక్కులను కాపాడేందుకు తనిఖీలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

యువతలో ఐక్యతా భావం, దేశభక్తి పెంపొందించుకోవాలి



అక్షరశక్తి, హనుమకొండ: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశ సమగ్రత, సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలమని, కులమతాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత సర్దార్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, ఐక్యతతోనే బలమైన, సమర్థవంతమైన భారతదేశ నిర్మాణం సాధ్యమని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

జర్నలిస్ట్ మృతికి సంతాపం



అక్షరశక్తి, హనుమకొండ: హైదరాబాద్‌కు చెందిన TVJA సభ్యుడు, TV9 వీడియో జర్నలిస్టు పూదోట జోసఫ్ తంబి మృతి పట్ల వీడియో జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో TVJA తరఫున వరంగల్ జిల్లా చెన్నారావుపేట గ్రామానికి వెళ్లి జోసఫ్ తంబి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్టు కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వృత్తిపరమైన అనుబంధం మాత్రమే కాకుండా మానవీయ సంబంధాలకు కూడా జర్నలిస్టులు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి సీనియర్ వీడియో జర్నలిస్టు అమర్, TV9 వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ పెద్దిష్, సీనియర్ వీడియో జర్నలిస్టులు సెంసాని మోహన్, గొర్రె సంజీవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మేకల రవి మరణం కమ్యూనిస్టు పార్టీకి, దళిత ఉద్యమానికి తీరని లోటు

అక్షరశక్తి, వరంగల్ : నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ వ్యక్తి కామ్రేడ్ మేకల రవి అని, ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి, దళిత ఉద్యమానికి తీరని లోటని యంఆర్పియస్ జాతీయ నాయకులు పుట్ట రవి, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. వరంగల్ శివ నగర్ ప్రాంతానికి చెందిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి(57) అనారోగ్యంతో మరణించిన సందర్భంగా రవి మరణవార్త విషయాన్ని తెలుసుకున్న పుట్ట రవి, చుంచు రాజేందర్ మేకల రవి భౌతిక దేహానికి పూల మాలల వేసి నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మేకల రవి అనారోగ్యంతో అమరత్వం పొందడం బాధాకరమని, రవి కష్టనష్టాల్ని ఎదుర్కొని మంచితనంతో, కలుపుకోలుతనంతో ఎంతో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని అన్నారు. మేకల రవి 1984లో అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) లో చేరి ఎఐవైఎఫ్ వరంగల్ నగర కార్యదర్శిగా, 20052014 వరకు సిపిఐ వరంగల్ నగర కార్యదర్శిగా మూడు పర్యాయాలు, అనంతరం మాజీ వరంగల్ రూరల్ మరియు అర్బన్ జిల్లా కార్యదర్శిగా పని చేసి పార్టీ రాష్ట్ర సమితి సభ్యులుగా కొనసాగుతూ సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం,దళిత ఉద్యమానికి విశేషంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ వ్యక్తి మేకల రవి అని అన్నారు. రవి మరణం ఆ కుటుంబానికి,యావత్తూ సమాజానికి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చుంచు నరేష్, న్యాయవాది బచ్చలకూర సారంగపాణి, రాజు, విజేందర్,సత్యం తదితరులు పాల్గొన్నారు.



గుడిసెలపై గూండాగిల!

వైఎస్సార్ నగర్‌లో రౌడీమూకల వీరంగం

పేదల గుడిసెలే లక్ష్యంగా దాడులు!

- 22 ఏళ్లుగా నివాసముంటున్న గుడిసెవాసులు..
- ఖాళీ చేయాలంటూ రౌడీమూకల బెదిరింపులు
- అత్యంత విలువైన ప్రభుత్వ స్థలంపై ప్రైవేటు వ్యక్తుల కన్ను.. ఆక్రమణకు కుట్ర?
- గుడిసెలు కూల్చివేత.. బాధితుల్లో తీవ్ర భయాందోళనలు
- దాడులు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు..
- అధికార పార్టీ ఎమ్మెల్యే మౌనం!
- కాంగ్రెస్ హయాంలోనే గుడిసెలు వేసుకున్నాం..
- అదే ప్రభుత్వంలో ఇప్పుడు వెళ్లగొట్టే యత్నమా?









అక్షరశక్తి, కాజీపేట :

ఒకవైపు నిలువ నీడ కోసం నిరుపేదల ఆరాటం.. మరోవైపు విలువైన భూమిపై కన్నేసిన శక్తుల కబ్జా ప్రయత్నాలంటూ ఆరోపణలు.. ఇంకోవైపు గుడిసెల్లో నివసిస్తున్న పేదలపై రౌడీమూకల దాడులు, బెదిరింపులు! గ్రేటర్ వరంగల్ 62వ డివిజన్ పరిధిలోని కాజీపేట చౌరస్తాకు సమీపంలో ఉన్న వైఎస్సార్ నగర్‌లో పరిస్థితులు రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతున్నాయి. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే గుడిసెలు వేసుకుని, కూలీనాలీ చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేదలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. స్థలం ఖాళీ చేయాలని హెచ్చరిస్తూ గుడిసెలను కూల్చివేస్తుండటంతో నిరుపేద కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాయి. తమకు దిక్కెవరంటూ బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. పేదల నివాసాలను కాపాడాల్సిన యంత్రాంగం ప్రేక్షకపాత్ర పోషిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

22 ఏళ్ల బతుకు.. ఒక్కసారిగా ప్రశ్నార్థకం!







కాజీపేట చౌరస్తాకు సమీపంలోని వైఎస్సార్ నగర్‌లో సుమారు 22 ఏళ్లుగా నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నాయి. నగరంలో చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటూ, ఇళ్లలో పనిచేస్తూ వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొస్తున్నాయి. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలోనే తాము ఇక్కడ గుడిసెలు వేసుకుని నివాసం ఏర్పరచుకున్నామని స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి ఈ ప్రాంతానికి వైఎస్సార్ నగర్‌గా పేరు పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని వివరిస్తున్నారు. ఇన్నేళ్లుగా తమకు సంబంధించిన ఇంటి నంబర్లు, ఆధార్ కార్డులు, లేబర్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు సైతం ఇదే చిరునామాపై ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇన్నాళ్లూ తమ నివాసాలపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయని వ్యక్తులు ఇప్పుడు అకస్మాత్తుగా వచ్చి స్థలాన్ని ఖాళీ చేయాలంటూ బెదిరించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు.

ఏడు నెలలుగా భూమిపై కన్ను!

వైఎస్సార్ నగర్‌లోని అత్యంత విలువైన స్థలంపై సుమారు ఏడు నెలలుగా కొందరు ప్రైవేటు వ్యక్తులు కన్నేశారన్నది బాధితుల ప్రధాన ఆరోపణ. ఎలాగైనా ఆ స్థలాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనే ఉద్దేశంతో పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే కొందరు వ్యక్తులు నేరుగా ముందుకు రాకుండా రౌడీమూకలను రంగంలోకి దించుతున్నారని ఆరోపిస్తున్నారు. స్థలం తమదంటూ బెదిరింపులకు దిగడం, గుడిసెల్లో నివసిస్తున్న వారిపై దాడులు చేయడం, బలవంతంగా ఖాళీ చేయించేందుకు ప్రయత్నించడం నిత్యకృత్యంగా మారిందని వాపోతున్నారు. గుడిసెలను కూల్చివేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఎదురు ప్రశ్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిపై హక్కులు ఎవరివి? దాని అసలు స్థితి ఏమిటి? ప్రైవేటు వ్యక్తులు ఏ ప్రాతిపదికన తమదంటూ వాదిస్తున్నారు? అన్న ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది.

గుడిసెలు కూల్చివేత.. కన్నీటి పర్యంతం!

రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు.. రోజంతా కష్టపడితే వచ్చే అరకొర సంపాదనతో పిల్లలను చదివించుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటున్నాయి. అలాంటి వారి గుడిసెలను కూల్చివేస్తుండటంతో ఎక్కడ తలదాచుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సైతం భయాందోళనలకు గురవుతున్నారు. రెండు దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని, ఇదే తమకు జీవనాధారమని, తమను బలవంతంగా వెళ్లగొడితే ఎక్కడికి వెళ్లి బతకాలని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమకు మరో ఇల్లు లేదని, ఆస్తిపాస్తులు లేవని, కూలీ పనులు చేసుకుంటూ ఈ గుడిసెల్లోనే జీవితాలు వెళ్లదీస్తున్నామని చెబుతున్నారు. ఒక్కసారిగా గుడిసెలు నేలమట్టం చేస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా, సంబంధిత అధికారుల సమక్షం లేకుండా ఎవరైనా బలవంతంగా నివాసాలను తొలగించే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు!

వైఎస్సార్ నగర్‌లో గుడిసెవాసులపై దాడులు, బెదిరింపులు, కూల్చివేతలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నప్పటికీ పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రౌడీమూకలు వచ్చి గుడిసెలను ధ్వంసం చేస్తున్నా, పేదలను బెదిరిస్తున్నా తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. భూమిని ఆక్రమించుకోవాలనుకునే వ్యక్తులకు పరోక్షంగా సహకరిస్తున్నారా? అన్న ప్రశ్నలు సైతం బాధితుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇక్కడి పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, దాడులకు పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికార పార్టీ అండ ఉందా? ఎమ్మెల్యే మౌనమెందుకు?

వైఎస్సార్ నగర్‌లో జరుగుతున్న పరిణామాల వెనుక అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరి అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ కొందరు వ్యక్తులు పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, తమ సమస్యను పరిష్కరించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ఎమ్మెల్యే ఇప్పటివరకు తమ వద్దకు వచ్చి పరిస్థితులను పరిశీలించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదల గుడిసెలు కూలిపోతుంటే ప్రజాప్రతినిధులు ఎక్కడున్నారని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు, ఆపదలో ఉన్నప్పుడు ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు. అధికార పార్టీ నాయకత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధితులకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు.

గుడిసెలు వేయించింది కాంగ్రెస్ హయాంలోనే.. ఇప్పుడు కూల్చేది కూడా అదే హయాంలోనా?

2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తాము ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని జీవనం ప్రారంభించామని బాధితులు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో తమ నివాసాలకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించిన అధికారులే ఇప్పుడు గుడిసెలను తొలగించే ప్రయత్నాల్లో భాగమవుతున్నారంటూ వారు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఒకప్పుడు తమ నివాసాలకు సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వ వ్యవస్థలే ఇప్పుడు తమను నిరాశ్రయులను చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమి అని చెబుతున్న స్థలంలో రెండు దశాబ్దాలుగా నివసిస్తున్న తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. భూమి హక్కులపై వివాదం ఉంటే రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు తేల్చాలని, అప్పటివరకు ఎలాంటి బలవంతపు కూల్చివేతలు, దాడులు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

పేదలకు న్యాయం జరిగేదెప్పుడు?

వైఎస్సార్ నగర్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తక్షణమే తెరదించాలని స్థానికులు కోరుతున్నారు. స్థలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, సర్వే వివరాలు, ప్రభుత్వ భూమి స్వరూపం, ఆక్రమణల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. గుడిసెవాసుల నివాసాలకు రక్షణ కల్పించడంతోపాటు దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇన్నేళ్లుగా అక్కడే నివసిస్తున్న నిరుపేద కుటుంబాల పునరావాసం, జీవన భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. విలువైన భూముల కోసం పేదల బతుకులను బలిచేసే పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వైఎస్సార్ నగర్ బాధితులకు న్యాయం చేస్తారా? లేక గుడిసెలు నేలమట్టమవుతున్నా మౌన ప్రేక్షకులుగానే మిగిలిపోతారా? అన్నది వేచి చూడాలి.





- జేబులో రూపాయి లేకున్నా టాలెంట్ ఉంది
- అమ్మ ఆశీర్వాదం, నాన్న పోరాటం స్ఫూర్తి
- సినిమానే ఊపిరిగా దేవేందర్ నేరెళ్ల ప్రయాణం

ఉద్యోగం చేస్తే జీవితం స్థిర పడుతుందని తెలిసినా....తన కలను వదులుకోలేకపోయాడు. రూమ్ అద్దె కోసం పార్ట్ టైమ్ డెలివరీ చేశాడు, స్నేహితులతో కలిసి షార్ట్‌ఫిల్మ్‌లు తీశాడు. అపజయాలతో కుంగి పోయినా మళ్లీ నిలబడి కలం పట్టాడు. టాలెంట్ ఉంటే మరేదీ అక్కరలేదు అని ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తిగా మనకు కనబడతాడు. ఇప్పుడు 'సింగిడి' సినిమాతో దర్శకుడిగా, రచయితగా తన ప్రతిభను చాటుకునే ప్రయత్నం చేస్తున్నాడు. మనిషి జీవితంలో కొన్ని కలలు తనకోసం మాత్రమే పుట్టవు. తల్లిదండ్రుల కష్టాలకు అర్థం తీసుకురావాలనే తపనతో, సమాజాన్ని ప్రశ్నించాలనే ఆలోచనతో పుడతాయి. ఈ రెండు భావాలతో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ సినిమా రంగంలో గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్న యువకుడు దేవేందర్ నేరెళ్ల అడుగుల పయనం ఇది.

కథలే ఆస్తి, ఆత్మవిశ్వాసం!





వ్యవసాయం నుండి సినిమా వరకు...

తెలంగాణా పల్లెలు అంటే వ్యవసాయమే ప్రధాన ఆధారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన దేవేందర్ ప్రయాణం ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యత, స్నేహితుల సహకారం, అపజయాలు, పట్టుదల కలగ లిసిన కథ. వ్యవసాయ కుటుంబంలో పుట్టి.. సామాజిక చైతన్యంతో పెరిగిన నేపథ్యం. దేవేందర్ తల్లిదండ్రులు కుమారస్వామి, రాధ. ముగ్గురు అక్కల తర్వాత జన్మించిన ఏకైక కుమారుడు. వ్యవసాయమే జీవనాధారమైనా, పిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రాధాన్యమి చ్చారు. దేవేందర్‌ను ఇంజినీర్‌గా చూడాలన్న ది తండ్రి కల. కుమారస్వామికి కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రజా పోరాటాలతో అనుబంధం ఉండేది. ఇంట్లో అంబేద్కర్, స్టాలిన్, లెనిన్, చే గువేరా, భగత్‌సింగ్ వంటి నాయకుల పుస్త కాలు ఉండేవి. వాటి పరిచయం దేవేందర్‌లో సామాజిక అంశాలపై ఆసక్తిని పెంచింది. తండ్రి ఉద్యమాలకు వెళ్లినప్పుడు వ్యవసాయ పనులు, కుటుంబ బాధ్యతలు చూసుకునేది తల్లి రాధ. తండ్రి నుంచి పోరాట స్ఫూర్తి, తల్లి నుంచి ప్రేమ అతని వ్యక్తిత్వానికి పునా దులయ్యాయి. తెలుగు భాషపై చిన్ననాటి నుంచే మక్కువ ఉన్న దేవేందర్ పదో తరగతి రోజుల్లో పద్యాలు కంఠస్థం చేయడం, పాటలు రాయడం మొదలుపెట్టాడు. డిగ్రీలో అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం చదివిన తర్వాత సమాజం లోని అసమానతలను ప్రశ్నించే రచనలపై ఆసక్తి పెరిగింది. పుస్తక ప్రదర్శనలకు వెళ్లడం, కథలు, కవితలు, పాటలు రాయడం అలవాట య్యాయి. ఆ కథలను తెరపై ఆవిష్కరించాలనే ఆలోచనతో సినిమాల వైపు అడుగేశాడు.

ఊరి నుంచి మొదలైన కెమెరా ప్రయాణం...

డిగ్రీ పూర్తయ్యే సమయానికి పరిచయాలు, ఆర్థిక అండ లేకపోయినా తన ఆలోచనలను దృ శ్యాలుగా మార్చాలనుకున్నాడు. బామ్మర్ది, మి త్రులతో కలిసి తాత వద్ద ఉన్న చిన్న కెమెరాను అద్దెకు తీసుకుని గ్రామంలో కామెడీ వీడియోలు తీశాడు. వాటిలో కనిపించిన తనను గ్రామస్తు లు గుర్తుపట్టడం అతనికి కొత్త అనుభూతిని చ్చింది. ప్రజలకు చేరువయ్యే మాధ్యమంగా సినిమాకు ఉన్న శక్తిని అక్కడే గుర్తించాడు.

ఆ అనుభవంతో హన్మకొండకు వచ్చి, తనలాంటి ఆలోచనలు ఉన్న మిత్రులతో కలిసి స్టూడియోలో పనిచేశాడు. షార్ట్‌ఫిల్మ్‌ల కు కథలు, డైలాగులు రాస్తూ దర్శకత్వం వహించాడు. "కథ బాగుంది", "డైలాగులు బాగున్నాయి" అనే ప్రశంసలు అతనిలో ఆత్మ విశ్వాసం నింపాయి.

ఉద్యోగం..కలలు

బతుకుదెరువు కోసం చిరు ఉద్యగం చేస్తూ, మిగిలిన సమయంలో సినిమా కలలు. సినిమా రంగంలో కొనసాగేందుకు ఆర్థికంగా ని లదొక్కుకోవాలి. ఉద్యోగంలో చేరితే కలకు సమయం దొరకదనే భయంతో కొంతకాలం ఆన్‌లైన్ డెలివరీలు, ర్యాపిడో వంటి పనులు చేశాడు. వచ్చిన డబ్బుతో గది అద్దె, భోజనం చూసుకుని, మిగిలిన మొత్తాన్ని కూడబెట్టి రెండు మూడు నెలలకు ఒక షార్ట్‌ఫిల్మ్ తీశాడు. కెమెరామెన్, ఎడిటర్‌గా పనిచేసే మిత్రులు అతనికి అండగా నిలిచారు. కొన్ని సార్లు భోజనం కూడా సరిగా చేయకుండా ఉదయం నుంచి రాత్రి వరకు కలిసి పనిచేశా రు. డబ్బు కంటే స్నేహాన్ని, సౌకర్యాల కంటే కలను నమ్ముకున్న బృందంతో ప్రయాణం కొనసాగింది.

తొలి ప్రయత్నం...

కరోనా లాక్‌డౌన్‌లో దేవేందర్ రూపొందిం చిన తొలి షార్ట్‌ఫిల్మ్ 'మరవకురా నీ జెండా'. పరిమిత సమయాల్లో చిత్రీకరించిన ఈ చిత్రం ప్రశంసలు అందుకుంది. తర్వాత 'కేరాఫ్ మిడిల్ క్లాస్'లో ఆర్థిక పరిస్థితుల వల్ల ఇద్దరు మిత్రులు ఎదుర్కొనే విద్యా సమస్యలు, వారి జీవితాల్లో వచ్చే మార్పులను చూపించాడు.

'మా తరం' (Nation Need Our Generation)లో అవకాశాలు ఉన్నప్పటికీ యువత విదేశాలకు ఎందుకు వెళ్తోంది, ఈ వలసలో తల్లిదండ్రుల పాత్ర ఏమిటి అనే ప్రశ్నలను ప్రస్తావించాడు. ఈ చిత్రానికి 2023లో నర్సంపేట లక్నెపల్లి బిట్స్ కళాశాల కార్యక్రమంలో ఉత్తమ షార్ట్‌ఫిల్మ్ అవార్డు లభించింది. ఇతర షార్ట్‌ఫిల్మ్‌లు, రెండు సినిమాలకు సంభాషణలు రాసిన దేవేందర్.. గద్దర్‌పై పాటతో పాటు 'బుజ్జమ్మ' ప్రేమగీతాన్ని కూడా రచించాడు. సామాజిక స్పృహ, ప్రేమ, కుటుంబ బంధాలను తన రచనల్లో పలికించేం దుకు ప్రయత్నించాడు.

రెండేళ్ల శ్రమ.. చివరకు మిగిలిన నిరాశ

'శనార్తి' సినిమా కోసం రెండేళ్లపాటు రచయిత విభాగంలో పనిచేశాడు. ఆ ప్రాజెక్టు తమ జీవి తాలను మార్చేస్తుందని మిత్రులతో కలిసి ఆశ పడ్డాడు. కానీ నిర్మాత తప్పుకోవడంతో సినిమా ఆగిపోయింది. కష్టపడి రాసిన కథలు, ఆశలు ఒక్కసారిగా నిలిచిపోవడంతో దేవేందర్ తీవ్ర నిరాశకు గురయ్యాడు. కొంతకాలం ఒంటరిగా గడిపి, పెన్ను పట్టుకోవాలనే ఆసక్తినీ కోల్పోయా డు. అయినా కలను పూర్తిగా వదులుకోలేకపో యాడు. తనలాంటి పరిస్థితుల నుంచి ఎదిగిన తెలంగాణ రచయితలు, దర్శకుల ఇంటర్వ్యూ లు చూస్తూ ధైర్యం తెచ్చుకున్నాడు. మళ్లీ కలం పట్టి కథలు రాయడం ప్రారంభించాడు.

ప్రయత్నమే విజయ పాఠం

సినిమా కోసం పోరాడుతున్న సమయంలో స్నేహితులు ఉద్యోగాల్లో స్థిరపడటం, కొత్త బైక్‌లు, ఐఫోన్లు కొనడం చూసేవాడు. తాను మాత్రం గది అద్దె, భోజన ఖర్చులకు డబ్బులు లెక్కపెట్టుకునేవాడు. "సినిమాలెందుకు? ఉద్యోగం చేసుకో" అనే మాటలు వినిపించేవి. మరోవైపు "నువ్వు విజయం సాధిస్తావు" అని ప్రోత్సహించే వారూ ఉండేవారు. ఈ మాటల మధ్య కలను కొనసాగించాలా, వదులుకోవా లా అనే అంతర్మథనం వెంటాడేది. ఇరవై ఏళ్లు దాటినా ఇంటికి వెళ్లినప్పుడు తల్లిదండ్రులను డబ్బులు అడగాల్సి రావడం అతనికి బాధ. కొన్నిసార్లు జేబులో డబ్బులు లేవని గుర్తించిన తల్లి రాధ, కొడుకుకు తెలియకుండా రూ.500 చేతిలో పెట్టేది. తల్లిదండ్రులను బాగా చూసు కోవాలనుకున్న కొడుకు వారినుంచే డబ్బులు తీసుకోవాల్సి రావడం అతన్ని లోపల నుంచి కలచివేసేది.

అమ్మ ఫోన్‌లో "ఏం చేస్తున్నావురా?" అని అడిగినా తన పరిస్థితిని పూర్తిగా చెప్పలేక, "రేపు మాట్లాడతాను అమ్మా.. నీ ఆరోగ్యం జాగ్రత్త" అని ఫోన్ పెట్టేవాడు. అయితే తల్లిదం డ్రులకు అతని విజయాపజయాల కంటే అతనే ముఖ్యం. ఇంటికి వెళ్లినప్పుడు తల్లి చేపల కూర వండి పెట్టడం, తండ్రి కల్లు తీసుకురావడం వారి ప్రేమకు నిదర్శనం.

కొత్త మలుపు....సింగిడి మెరుపులు

నిరాశలో ఉన్న దేవేందర్‌కు హన్మకొండ అడ్వకే ట్ రాచకొండ ప్రవీణ్ కుమార్ సొంత అన్నలా అండగా నిలిచారు. సినిమా రంగంలోని పలుపురు ప్రముఖులను పరిచయం చేశారు. ఆయన ద్వారా జర్నలిస్ట్ గుంపల్లి గౌతమ్ పరి చయమయ్యారు. దేవేందర్ కథలను గుర్తిం చిన గౌతమ్, దర్శక నిర్మాత డాక్టర్ సైన్ వేణు యాదవ్ వద్దకు తీసుకెళ్లారు.

కథ నచ్చడంతో దాన్ని సినిమాగా నిర్మించేం దుకు డాక్టర్ వేణు యాదవ్ అంగీకరించారు. అలా 'సింగిడి'తో దేవేందర్ జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది. సైన్ స్టూడియోస్ నిర్మాణంలో, డాక్టర్ సైన్ వేణు యాదవ్ నిర్మా తగా రూపొందుతున్న ఈ చిత్రానికి దేవేందర్ రచన, దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ పల్లెటూరి నేపథ్యంలో సాగే ప్రేమకథగా తెరకె క్కుతున్న ఈ సినిమాలో నిజజీవిత సంఘటన లోని అంశాన్నీ ఆవిష్కరించనున్నారు.

ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాంతంలో చిత్రీకరణ జరుగుతున్న ఈ సినిమా తొలి షె డ్యూల్‌లో సుమారు 30 రోజులు పనిచేశారు. షూటింగ్ 80 శాతం పూర్తయిందని దేవేందర్ తెలిపాడు. గౌతమ్ మిత్రుడు బేతి సతీష్‌తో పాటు ఎస్ఐ చల్ల రాజు, ఎంఆర్ఓ గిరిబాబు అందించిన సహకారాన్ని ఆయన గుర్తుచేసు కున్నాడు.

కలానికీ గుర్తింపు...

కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా విశ్వవిద్యాలయ చరిత్ర, విద్యా ర్థుల పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే పాట రాయాలని గుంపల్లి గౌతమ్ సూచించారు. దేవేందర్ రచించిన 'యుద్ధభూమి కాకతీయ యూనివర్సిటీ' పాటను ఉపకులపతి, రిజి స్ట్రార్ చేతుల మీదుగా 'Dev Cineworks' ఛానల్‌లో విడుదల చేశారు. దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. సినిమాలకు కథలు రాస్తూ, దర్శకత్వం వహిస్తూనే సామాజిక అంశాలపై పాటలు రాయడం అతని సృజనాత్మక ప్రయా ణంలో మరో కోణం. నిరాశ ఎదురైన ప్రతిసారీ దేవేందర్ గుర్తుచేసుకునే మాట: "If you shine like a sun, first you burn like a sun." విజయం కోసం కష్టాలను ఎదుర్కో వాల్సిందేనని భావించి మళ్లీ ప్రయత్నించేవాడు. అండదండలు లేకుండా చిన్న గదుల్లో ఉంటూ అవకాశాల కోసం తిరిగి ఎదిగిన తెలంగాణ యువకుల అనుభవాలు అతనికి మార్గదర్శక మయ్యాయి. ఆర్థికంగా ఇంకా స్థిరపడలేదనే అసంతృప్తి ఉన్నప్పటికీ, రాయడం మాత్రం ఆపకూడదని నిర్ణయించుకున్నాడు.

తెలంగాణ మట్టి కథలే రేపటి లక్ష్యం.

సినిమా వినోదం మాత్రమే కాదు..

దేవేందర్‌కు సినిమా అంటే కేవలం వినోదం కాదు. ఒక ప్రాంతపు సంస్కృతి, ప్రజల జీవితం, సామాజిక వాస్తవాలను తెరపై చూపించే మాధ్యమం అని నమ్ముతాడు. తెలంగాణ పల్లెల జీవితం, నిజజీవిత సంఘటనలు, మరు గునపడిన ఉద్యమాల చరిత్ర, ప్రేమ కథలను సినిమాలుగా పరిచయం చేయాలన్నది అతని లక్ష్యం. ములుగులపల్లిలో మొదలైన పదాల ప్రయాణం హన్మకొండలో కెమెరా ముందుకు వచ్చింది. షార్ట్‌ఫిల్మ్‌ల నుంచి 'సింగిడి' వరకు సాగింది. ఈ ప్రయాణంలో ప్రశంసలు, అవమానాలు, ఆశలు, నిరాశలు ఉన్నా.. తల్లి దండ్రుల నమ్మకం అతనికి అండగా నిలిచింది. అమ్మ చేతిలో నుంచి అందుకున్న ఆ రూ.500 నోటు దేవేందర్ కు కేవలం డబ్బు కాదు.. తన కలల కోసం ఇంకా పోరాడాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంది. నాన్న పుస్తకాలు సమాజాన్ని చూసే చూపునిచ్చాయి. స్నేహితుల సహకారం అడుగులు వేయించింది. ఇప్పుడు అతని చేతిలోని కలం, కెమెరా.. తెలంగాణ మట్టి కథలను తెరపైకి తీసుకురావాలనే ఆశకు ప్రతీ కలు. విజయం ఎప్పుడు వస్తుందో తెలియదు. కానీ కలను వదులుకోకుండా సాగుతున్న దేవేందర్ ప్రయాణం.. తమ కలలను నిజం చేసుకోవాలని తపించే ఎంతోమంది యువకు లకు స్ఫూర్తినిచ్చే కథ.

సౌత్‌జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలకు కేయూ జట్టు



అక్షరశక్తి, కేయూ క్యాంపస్ : 2026-27 సంవత్సరానికి సంబంధించి విశాఖపట్నంలోని గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) ఆధ్వర్యంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు నిర్వహించనున్న సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయ పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీలకు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టు ఎంపికైంది. కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి తెలిపిన వివరాల ప్రకారం..కేయూ జట్టులో కేయూ పరిధిలోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)కు చెందిన కొండోజు దీపక్‌బాబు, చిర్రా దినేష్, ధరావత్ రాజేశ్వర్, శ్రీ సాయిస్వరూప్‌తోపాటు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు చెందిన బండా రాము ఉన్నారు. వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పీడీ యు. రవీందర్ కోచ్ కమ్ మేనేజర్‌గా జట్టుతోపాటు వెళ్లనున్నారు. ఎంపికైన క్రీడాకారులు విశ్వవిద్యాలయం తరఫున పోటీల్లో పాల్గొననున్నారు.

కేయూ జూడో జట్టుకు 13 మంది ఎంపిక



అక్షరశక్తి, కేయూ క్యాంపస్: కాకతీయ విశ్వవిద్యాలయ పురుషులు, మహిళల జూడో జట్ల ఎంపిక పోటీలు శనివారం నిర్వహించారు. 50 నుంచి 100 కిలోల వరకు వివిధ బరువు విభాగాల్లో జరిగిన ఈ పోటీలకు ఉమ్మడి వరంగల్‌తోపాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల నుంచి సుమారు 50 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ ఎంపిక‌ల్లో మహిళల విభాగం నుంచి ఏడుగురు, పురుషుల విభాగం నుంచి ఆరుగురు చొప్పున మొత్తం 13 మంది ఎంపికైనట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి తెలిపారు. నవంబర్‌లో తమిళనాడులోని వెల్లూరులో ఉన్న వీఐటీ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ జూడో పోటీల్లో వీరు కేయూ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఎస్. కుమార్ వెల్లడించారు. ఎంపికలకు సెలెక్టర్లుగా కిషన్, శశికాంత్, యాసిన్, ఎన్. రమేష్ వ్యవహరించారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయి రిఫరీలు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్‌స్టేషన్ భీమారానికి తరలింపు

నవంబర్ 1 నుంచి కొత్త భవనంలో సేవలు

అక్షరశక్తి, వరంగల్: హనుమకొండ మహిళా పోలీస్‌స్టేషన్‌ను సుబేదారిలోని పోలీస్‌స్టేషన్ పై అంతస్తు నుంచి భీమారంలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ భవనానికి తరలించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ తెలిపారు. మహిళలు, ఫిర్యాదుదారులకు పోలీసు సేవలు మరింత సులభంగా అందుబాటులో ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సుబేదారి భవనంలో స్థలాభావం కారణంగా మహిళా పోలీస్‌స్టేషన్ నిర్వహణతోపాటు కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. భీమారంలోని విశాలమైన ప్రాంగణంలో మహిళా పోలీస్‌స్టేషన్‌తోపాటు సర్వోదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నూతన ప్రాంగణంలోనే సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ మార్పును గమనించాలని కోరారు.

అర్ధరాత్రి హనుమాన్ విగ్రహం తొలగింపు దుర్మార్గం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై రావు పద్మారెడ్డి ఆగ్రహం
- బాధితులకు మద్దతుగా వెళ్తుండగా హౌస్ అరెస్ట్ చేశారని ఆరోపణ
- విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించే వరకు పోరాటం ఆగదని స్పష్టం





అక్షరశక్తి, కాజీపేట : కాజీపేట సోమిడి విష్ణుపురి వడ్డెర కాలనీలో హనుమాన్ విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించడం దుర్మార్గమైన చర్య అని బీజేపీ నాయకురాలు రావు పద్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. వడ్డెర కాలనీలో సుమారు వంద కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా చిన్న గద్దె ఏర్పాటు చేసుకుని జెండా ఎగురవేస్తూ, వినాయక చవితి, హనుమాన్ పూజలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఏ ప్లాట్‌కు ఇబ్బంది లేకుండా రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకున్న హనుమాన్ విగ్రహాన్ని అధికారులు, పోలీసులు రాత్రికి రాత్రే తొలగించడం అన్యాయమన్నారు.

హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారా?

ఇతర మతాలకు సంబంధించిన జెండాలు, నిర్మాణాల విషయంలో స్పందించని అధికారులు హిందువుల ఆరాధనా స్థలాల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తున్నారని రావు పద్మారెడ్డి ఆరోపించారు. ఇటీవల శాయంపేట, హైదరాబాద్‌లో జరిగిన విగ్రహాల తొలగింపు ఘటనలతోపాటు కాజీపేటలో హనుమాన్ విగ్రహం తొలగింపు పరిణామాలు ప్రభుత్వ వైఖరిపై అనుమానాలు కలిగిస్తున్నాయని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను సహించబోమని, ప్రజలు తగిన సమయంలో తమ నిరసనను తెలియజేస్తారని పేర్కొన్నారు.

హౌస్ అరెస్ట్‌తో ఉద్యమాన్ని ఆపలేరు

విగ్రహ తొలగింపు ఘటనతో ఆవేదనకు గురైన బాధితులకు మద్దతు తెలిపేందుకు సంఘటనా స్థలానికి వెళ్తున్న తనను సుబేదారి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో పోలీసులు గృహ నిర్బంధం చేయడం అప్రజాస్వామికమని రావు పద్మారెడ్డి విమర్శించారు. ఎన్ని నిర్బంధాలు విధించినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా భక్తుల తరఫున, ధర్మ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

విగ్రహ పునఃప్రతిష్ఠ వరకు పోరాటం

కాజీపేట వడ్డెర కాలనీలో హనుమాన్ విగ్రహాన్ని తొలగించిన స్థలంలోనే తిరిగి ప్రతిష్ఠించే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని రావు పద్మారెడ్డి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, హిందూ సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. హిందువుల ఆరాధనా భావాలకు గౌరవం ఇవ్వాలని, తొలగింపు ఘటనపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల జాబితా సిద్ధం

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

అక్షరశక్తి, హన్మకొండ : మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రెండు వందల పదహారు మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 7 కేటగిరీలలో ఎంపికచేసామని.. ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో అంగన్వాడి టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ సిడిపిఓ ల సూక్ష్మ పరిశీలన, సామాజిక దర్యాప్తు నివేదిక అనంతరం నివేదికను, సంబంధిత అర్హులను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశ పెట్టి, జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ కమిటీ ఆమోదించగా అర్హులను ఎంపిక చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక చేసిన జాబితాలో తల్లితండ్రులు లేని బాలబాలికలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి ఇరువురు వదిలేయగా సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుతున్న వారికి, వితంతు మహిళలు, రక్షణ సంరక్షణ విద్యా వైద్య పోషకాహార అవసరతలు ఉన్న 28 మంది బాల బాలికలను 202627 సంవత్సరానికి గుర్తించి అర్హులుగా ఎంపిక చేయడం జరిగిందని, మొత్తం 216 మంది లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, బాలల సంక్షేమ సమితి సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, సీడీపీఓలు, విసిందు రాణి, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇంచార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, శిశు గృహ మేనేజర్ ఆరే శిరీష, ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఝాన్సీ, సునీత, కల్పన, రాణి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు, జి సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్, సుజాత, తదితర అధికారులు పాల్గొన్నారు.

పరకాలలో సర్దార్ పటేల్ విగ్రహం ఏర్పాటు చేయాలి



అక్షరశక్తి, పరకాల: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ..దేశంలోని సంస్థానాలను ఐక్యభారతంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన పరకాల పట్టణంలో ఆయన విగ్రహం లేకపోవడం విచారకరమన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో విగ్రహ ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు అనువైన స్థలాన్ని కేటాయించాలని గాజుల నిరంజన్ డిమాండ్ చేశారు. భావితరాలకు పటేల్ జీవిత చరిత్ర, దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పరిచయం చేసేందుకు విగ్రహ ఏర్పాటు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ్‌కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జంతిలాల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శి సంఘు పురుషోత్తం, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఓరుగల్లు వైభవాన్ని దేశ ప్రధానికి వివరించిన వరంగల్ బిడ్డ సూర్యకిరణ్

భారత్ పర్వ్‌లో పేరిణి నృత్యానికి ప్రధాని మోదీ ప్రశంసలు

స్వయంగా ప్రధానమంత్రికి తెలంగాణ సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని వివరించిన వరంగల్ బిడ్డ

పాతికేళ్లుగా పర్యాటక రంగానికే అంకితమైన జీవితం..

ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయని పట్టుదల

ఓరుగల్లు పర్యాటక శోభను ప్రపంచానికి చాటాలన్నదే లక్ష్యం..

శ్రమకు దక్కిన జాతీయ స్థాయి గుర్తింపు

పాతికేళ్ల తపనకు ప్రధాని ప్రశంసలు!





అక్షరశక్తి, హన్మకొండ : పర్యాటకమే ఊపిరిగా.. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలే తన గమ్యంగా.. ముఖ్యంగా ఓరుగల్లు పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటాలనే సంకల్పంతో పాతికేళ్లుగా అలుపెరగని ప్రయాణం చేస్తున్న వరంగల్ బిడ్డకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఆయనే పర్యాటక శాఖ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుజరాత్‌లో నిర్వహిస్తున్న 'భారత్ పర్వ్-2026' వేదికగా తెలంగాణ పర్యాటక వైభవాన్ని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించే అవకాశం ఆయనకు దక్కింది. తెలంగాణ పేరిణి నృత్య ప్రదర్శనను ప్రధాని ఆసక్తిగా తిలకించి ప్రశంసించడం, కళాకారులు, పర్యాటక శాఖ అధికారులతో కలిసి ఫొటోలు దిగడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్నో ఏళ్లుగా నిశ్శబ్దంగా సాగిస్తున్న ఆయన కృషికి ఈ పరిణామం తగిన గుర్తింపుగా నిలిచింది.

పాతికేళ్ల ప్రస్థానం.. ఎన్నో ఆటుపోట్లు!

సుమారు 25 ఏళ్లుగా పర్యాటక రంగాన్నే జీవితంగా మలుచుకున్న సూర్యకిరణ్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. పరిమిత జీతం.. ఆర్థిక ఇబ్బందులు.. వృత్తి పరమైన సవాళ్లు ఎన్నో ఎదురైనా తన లక్ష్యం నుంచి ఆయన ఎప్పుడూ పక్కకు తప్పుకోలేదు. తెలంగాణ పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు పరిచయం చేయడమే కాకుండా, ఓరుగల్లు చారిత్రక కట్టడాలు, శిల్పకళా సంపద, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలకు



జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న తపనతో నిరంతరం శ్రమిస్తున్నారు. వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా తెలంగాణ చరిత్రను, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసే బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు. అందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని ఆయన నిబద్ధతే నేటి గుర్తింపునకు పునాది.

ప్రధానికి తెలంగాణ వైభవం పరిచయం!

భారత్ పర్వ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రత్యేకతలను వివరించే క్రమంలో సూర్యకిరణ్ రాష్ట్ర చేనేత, చిత్రకళ, శిల్పకళా వైభవాన్ని పరిచయం చేశారు. పోచంపల్లి చేనేత కళలు, చేర్యాల చిత్రకళ, ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ విశిష్టతలను వివరించారు. రామప్ప ఆలయ నిర్మాణంలో ఉపయోగించిన ప్రత్యేక సాంకేతికత, కాకతీయుల శిల్పకళా నైపుణ్యం, తెలంగాణ చారిత్రక వారసత్వ సంపద గురించి తెలియజేశారు. అయోధ్య రామమందిర నిర్మాణంలో తెలంగాణ కళలు, సంప్రదాయాలకు సంబంధించిన అంశాలను సైతం ప్రస్తావిస్తూ రాష్ట్ర సాంస్కృతిక ఔన్నత్యాన్ని ప్రధానికి వివరించారు. దేశంలోని 29 రాష్ట్రాల పర్యాటక ప్రదర్శనశాలలు, ఆహార సంస్కృతులు, కళారూపాలు కొలువుదీరిన ఈ జాతీయ వేదికపై తెలంగాణ పేరిణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలవడం విశేషం.

ఓరుగల్లు కీర్తికి జాతీయ వేదికపై వెలుగు!

ఒకవైపు పేరిణి నృత్య కళాకారులకు జాతీయ వేదికపై గుర్తింపు.. మరోవైపు తెలంగాణ పర్యాటక వైభవాన్ని ప్రధానికి వివరించే అవకాశం.. వెరసి సూర్యకిరణ్ పాతికేళ్ల శ్రమకు దక్కిన గౌరవంగా ఈ ఘట్టాన్ని పర్యాటక రంగ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఓరుగల్లు పేరు దేశవ్యాప్తంగా మార్మోగాలన్న ఆయన ఆకాంక్షకు ఈ అవకాశం మరింత బలాన్నిచ్చింది. రామప్ప, వేయిస్తంభాల గుడి, వరంగల్ కోట వంటి చారిత్రక కట్టడాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి చాటాలన్నదే ఆయన నిరంతర ప్రయత్నం. ఆర్థిక ఇబ్బందులు విజయానికి అడ్డంకులు కావని, నిబద్ధతతో చేసే పనికి ఏదో ఒక రోజు తగిన గుర్తింపు లభిస్తుందని సూర్యకిరణ్ ప్రయాణం నిరూపిస్తోంది. ఉద్యోగాన్ని బాధ్యతగా.. బాధ్యతను లక్ష్యంగా.. లక్ష్యాన్ని జీవిత ధ్యేయంగా మలుచుకున్న ఆయన ప్రస్థానం పర్యాటక రంగంలో పనిచేస్తున్న వారికి, యువతకు స్ఫూర్తిదాయకం.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.